31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 11 నవంబర్ 2025 పేజీలు : 8


## అందెశ్రీ అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటు

◆సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి సంతాపం

చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 10 : రచయిత, కవి అందెశ్రీ అకాల మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లో అందెశ్రీ పార్థివ దేహం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి ఘన నివాళులు అర్పించారు.అందెశ్రీ సతీమణి కుమారున్నిఓదార్చి మనోధైర్యం కల్పించారు.ప్రభుత్వ పరంగా కుటుంబానికి అండగాఉంటామ ని,అన్ని రకాల సహాయ సహకా రాలు అందిస్తామని తెలిపారు.అనంతరం అందెశ్రీ పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచబడే ఏర్పాట్లను మంత్రి స్వయంగా దగ్గరుండి పరిశీలిం చారు. ఈ సందర్భంగా సీఎంఓ



సెక్రెటరీ శ్రీనివాస రాజు జిల్లా జాయింట్ కలెక్టర్ ముకుంద రెడ్డి , డీసీపీ బాల స్వామి, జీహెచ్ ఎంసీ అధికారులతో , జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి తో కలిసి ఏర్పాట్ల విషయంపైచర్చించారు.

## కుల ధృవీకరణ పత్రం

# అందించడంలో జాప్యం ఎందుకో..?

◆ధరణి ఆపరేటర్ చరవాణిలో మూవీతో కాలక్షేపం..

◆అప్లికేషన్ పేపర్లు సైతం గల్లంతు..

◆తైలం అందితేనే సర్టిఫికెట్ల తాళం ఓపెన్..

◆పైరవీలు చేసిన స్థానికేతరులకు ఇప్పటికే పలువురికి సర్టిఫికెట్ల మంజూరు..

◆ఇచ్చింది వాస్తవమే ఐతే ఏంటి అంటూ తహసీల్దార్ గరం గరం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10: దేవుడు వరం ఇచ్చిన పూజారి కనికరించడం లేదు అనే సామెతకు నిలువెత్తు నిదర్శనం ఉంది ఆ అధికారి పనితీరు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్ల కోసం ప్రజలు అర్జీ పెట్టుకొని చెప్పులు అరిగేల తిరిగిన ప్రయోజనం మాత్రం శూన్యంగానే మారింది. సంబంధిత అధికారి ఆర్ ఐ ఇచ్చిన దరఖాస్తులు దర్యాప్తు చేసి సంతకాలు పెట్టిన తహసీల్దార్ నిర్లక్ష్యం వాళ్ళ నిరుపేదలకు సేవలు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి పనికి తైలం అందితేనే సర్టిఫికెట్ల తాళం ఓపెన్ చేస్తామంటూ సిబ్బంది తమ చేతివటం చూపిస్తున్నారని ఆరోపించారు.







సర్టిఫికెట్లకై భూమి సంబంధిత సమస్యలతో వచ్చిన ప్రజలకు ధరణి ఆపరేటర్ చరవాణితో మూవీతో కాలక్షేపంచేస్తూ దర్శనం ఇవ్వడం దీనికి నిదర్శనమని అనుకుంటున్నారు.అర్జీలు పెట్టి రోజులు గడిచిన ఎన్ని సార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలితం లేకపోగా పైరవీలు చేసిన స్థానికేతరులకు ఇప్పటికే పలువురికి సర్టిఫికెట్ల మంజూరు చేశారని కనీసం ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోవడం లేదని పేర్కొన్నారు.తహసీల్దార్ నిర్లక్ష్యం వాళ్ళ సిబ్బంది చేతివటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చివరికి తిరిగి తిరిగి అలసిన ప్రజలు కనీసం మా అప్లికేషన్ లు మాకు ఇవ్వండి అంటూ అడిగిన పేపర్లు సైతం గల్లంతు అయ్యాయని సమాధానం ఇచ్చారని వాపోయారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని నిరుపేదలకు సక్రమంగా అందావలసిన సర్టిఫికెట్లు ఇప్పించాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే స్థానికేతరులకు ఫిరవిలతో సర్టిఫికెట్లు అందించడం పట్ల నేటి సాక్షి ప్రతినిధి వివరణ కోరగా సర్టిఫికెట్ ఇచ్చింది వాస్తవమేనని ఐతే ఏంటి మీరు ఎవ్వరు అడగడానికి అంటూ దురుసుగా మాట్లాడటం విశేషం.

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 : బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు



సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

◆అందెశ్రీకి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 : ప్రజాకవి అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటని, అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. ప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం



జయ జయహే తెలంగాణ.. జననీ జయ కేతనంతో పాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని బలో పేతం చేసేందుకు సాహితీ వేత్తగా, సమాజానికి మాయమై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని మేల్కొల్పారన్నారు. అందెశ్రీ రాసిన జయ జయ హే గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గీతంగా ప్రకటించారన్నారు. అందెశ్రీకి 2014 లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయిందన్నారు. అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డు ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.

## పర్యావరణ రక్షక్ అవార్డుల ఎంపిక

**చురకలు విలేకరి,రాయికల్,నవంబర్ 10 :** పర్యావరణ పరిరక్షణలో పాలుపంచుకున్న సామాజిక సేవకులను ఎంపిక చేసి పర్యావరణ రక్షక్ అవార్డులను అందించినట్లు రాయికల్ ప్రజా చైతన్య వేదిక వ్యవస్థాపకులు చింతకుంట సాయికుమార్ సోమవారం తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమలు ప్రతిష్టించిన మహేంద్ర సంఘం,గోనే కాపు రెడ్డీ,ఆలూర్,నవదుర్గ సేవ సమితి రాయికల్,విశ్వా యూత్ రాయికల్, మట్టి ప్రతిమలు పంపిణీ చేసిన మెసారపు శ్రీకాంత్, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఫంక్షన్ హాల్ కు స్టీల్ గ్లాసులు అందించిన మాచర్ల మారుతి, ఫంక్షన్ హాల్ యజమాని అంబల్ల శివ, మొక్కలే ప్రాణంగా భావించి మొక్కలను పెంచుతున్న పర్యావరణ పరిరక్షకులు సుంకిశాల సత్తయ్య లు పర్యావరణ రక్షక్ అవార్డులను ఎంపిక కాగా త్వరలో నిర్వహించనున్న కార్యక్రమంలో అవార్డులు అందించినట్లు తెలిపారు.కరోనా సమయంలో సామజిక సేవ చేసిన వైద్యులకు,రక్షదాతలకు,యువనాయకులు, మార్గదర్శకులు విద్యావేత్తలకు,ఉత్తమ ఉపాధ్యాయులకు,జర్నలిస్ట్,న్యాయవాదుల కు వివిధ కేటరిగిలో ప్రజాచైతన్య వేదిక ఆధ్వర్యంలో అవార్డులు అందించినట్లు వివరించారు.

## ఘనంగా గోదావరి మాత కార్తీక మహా హారతి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,నవంబర్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో కార్తీక సోమవారం పురస్కరించుకొని గోదావరి మాతకుఆలయ చైర్మన్ పూదరిరమేష్,ఈఓకాంతారెడ్డి,ఆధ్వర్యంలో అర్చకులు సంజీవ్ శర్మ,నాగరాజుశర్మలు ఘనంగా మహా హారతికార్యక్రమాన్ని నిర్వహించారు.గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గుండాటి గోపికాజితేం దర్ రెడ్డి, ఎండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,గుమ్ముల వెంకటేష్, పోలోజు శ్రీనివాస్,కందికట్ల రాజేష్ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అకాల మరణం బాధాకరం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 10 :** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అకాలమరణంపట్ల మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్య మంలో కవిగా మహొన్నతమైన పాత్రను నిర్వర్తించి ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా పది జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన అందెశ్రీ మరణం తీరని లోటన్నారు. ఆయన రాసిన మాయమై పోతున్నడమ్మా, మనిషన్న వాడు, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ, తదితర రచనలు ప్రజల హృదయాలను కదిలించా యని,ఆయన అకాల మరణం బాధాకరమని,అందెశ్రీ కుటుంబ సభ్యులకు కొప్పుల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన వ్యక్తుల బైండోవర్

**చురకలు విలేఖరి,కరీంనగర్ రూరల్, నవంబర్, 10 :** ఇటీవల కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన గొల్లపల్లి గ్రామానికి చెందిన దర్శనాల మహేష్ మరియు కిసాన్ నగర్ కు చెందిన పండుగ అనిల్ మరియు నీరుకుల్లా కుమార్ లను సోమవారం మరొకసారి అక్రమ ఇసుక రవాణా చేయకుండా కరీంనగర్ రూరల్ తాసిల్దార్ ముందు మూడు లక్షల పూచికత్తుతో బైండోవర్ చేశారు. మరియు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట నవంబర్ 10 :** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచిం చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగా రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం, ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాల ని పిలుపునిచ్చారు. ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహనా కల్పించి, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నాయబ్ తహశీల్దార్ మురళి, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోగ సతీష్‌కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 10.**

సింగరేణి ఆర్జి3 ఓసీ1 కార్యాలయ సీనియర్ సహాయకులు బోగ సతీష్ ఇటీవల ప్రకటించిన గ్రూప్2 ఫలితాలలో కరీంనగర్ లోని చేనేత మరియు జౌళి శాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా నియామకమై సింగరేణి ఉద్యోగాన్ని వదిలి వెళ్లుచున్న సందర్భంగా తోటి క్లరికల్ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఓసి1 ప్రాజెక్టు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పూలమాల, టవల్, చేనేత కండువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు, జ్ఞాపికలు, స్వీటు అందించి శు భాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు జింగిటి రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, కాలరీ మేనేజర్ రావుల పాపయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కార్యాలయంలో భోగ సతీష్ నిగర్విగా, కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని, సిన్సియారిటీని కొనియాడుతూ సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి న్యాయం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగానికి పట్టుదలతో ప్రయత్నించి గ్రూప్2 అధికారిగా ఎన్నికైన తీరును అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. వారింకా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భోగ సతీష్ మాట్లాడుతూ తాను సింగరేణికి వచ్చేటప్పటికి ఇక్కడి వాతావరణాన్ని ఊహించలేదని, ఆత్మీయంగా ఆహ్వానించి తనకు సహకరించిన సింగరేణి సంస్థ, అధికారులు, తోటి ఉద్యోగులను ఎప్పటికీ మరువనని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ రావు, మూర్తి, అఖిల్ అలీ, ప్రశాంత్, రామకృష్ణ, రాజు, పోతరాజు రవి, ఫణింద్ర, నబి, కిరణ్, శంకర్, సమత, దామోదర్ రావు, కొలిపాక సారయ్య, నవ్య, రణధీర్ రెడ్డి, రాజశేఖర్, రోహిణి లతోపాటు క్లరికల్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ధాన్యం కొనుగోలు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి, నవంబర్ 10 :** నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం 2025 పంట కొనుగోలు సజావుగా జరిగేందుకు రైతులు తమ ధాన్యాన్ని 17 తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టుకుని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అన్నారు.కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన నాణ్యమైన ధాన్యానికి వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతులకు డబ్బులు జమ చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యూరియా కోసం ఆందోళన వద్దు

**అన్నదాతలకు ఎమ్మెల్యే బత్తుల బలరాం కృష్ణ భరోసా**

**కోరుకొండ నవంబర్ 10 (చురకలు న్యూస్):** రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేసేలా తక్షణ చర్యలు తీసుకుంటున్నాను అని ఎమ్మెల్యే బలరామకృష్ణ అన్నారు.రాష్ట్రంలో అందుబాటులో యూరియా ఉందని రైతులు కంగారు పడొద్దని సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో సోమవారం రాజానగరం నియోజకవర్గ ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు , డైరెక్టర్లు సంఘ సీఈవో మండల వ్యవసాయ అధికారులు , వ్యవసాయశాఖ అసిస్టెం ట్ డైరెక్టర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎట్టి పరిస్థితిల్లో రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చూస్తుందని, రైతులు ఆందోళన పడనవసరం లేదని రాష్ట్రంలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు . ప్రాథమిక సహకార సంఘాలవారీగా ఆయన యూరియా నిల్వలను ఆయన ఆరా తీశారు. ఈ విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా చూస్తామని చెప్పారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి , ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని అన్నారు. అవసరమైతే పరిస్థితిని వ్యవసాయ శాఖా మంత్రికి , ఉన్నతాధికారుల దృష్టికి తెస్తామని తెలిపారు.

# రూ.100 కోట్ల భూ కబ్జాపై వేగవంతంగా విచారణ పూర్తి చేయాలి

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 :** జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో సంచలనంగా మారిన రూ.100 కోట్ల భూకబ్జాపై వేగవంతంగా విచారణ జరపాలని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. జగిత్యాల పట్టణంలో గత వారం, పది రోజులుగా జరుగుతున్న 100 కోట్ల భూకబ్జా అంశంపై విచారణ వేగవంతం చేస్తూ, జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల సర్వే నెంబర్ 138తో పాటుగా, ఆ భూమిని అనుకోని చుట్టూ ఉన్న సర్వే నెంబర్ సర్వే నెంబర్ లలో భూమి అన్యాక్రతం అయినట్లుగా ఆరోపణలు, వాటి ఆధారంగా పత్రికలు, మీడియాలో వస్తున్న వార్త కథనాల నేపథ్యంలో జిల్లా అధికారం యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇదే స్థలం అనుకోని అనేక వ్యాపార, వాణిజ్య స్థలాలు సైతం ఉన్నందున నిష్పక్షపాత విచారణ జరిపి, ప్రభుత్వం కు సంబంధించిన భూమి దురాక్రమణకు గురైనట్లయితే వెంటనే స్వాదీన పరిచ్చు కునేలా చర్యలు చేపట్టాలని జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పక్షాన సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. రూ.100 కోట్ల పైబడిన ఆస్తి కబ్జాపై ఇటీవల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళింది విధితమే. ఈ క్రమంలో కబ్జా అంశంపై సమగ్ర విచారణ జరిపిం చాలని వివిధ పార్టీల మద్దతు లభిస్తోంది.

# శివాలయాలకు కార్తీక శోభ

**-శివయ్యకు పంచామృత అభిషేకాలు**
**-ప్రత్యేక అలంకరణలో స్వామి వారు,అమ్మవారు**
**-11,365,1008 ఒత్తులు వెలిగించిన మహిళలు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (10) :** కార్తీకమాసం ముడవ సోమవారం సందర్భంగా శివాలయాలకు కార్తిక శోభ నెలకొంది భక్తులు గోదావరి నదిలో పుణ్యసాన్నలు ఆచరించి సమీపంలోని శివాలయాలలో స్వామివారికి పంచామృత అభిషేకాలను నిర్వహించి ప్రత్యేక పుజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా,యమాపూర్, పక్కిర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, ములరాంపూర్,ఎర్దండి,కోమటి కొండాపూర్,వర్ష కొండ,కోజకొత్తూరు, కేశపూర్,డబ్బా,అమ్మక పేట్, ఇబ్రహీం పట్నం గ్రామాలలో శివాల యాలలో పంచామృత అభిషేకాలు అనతరం ప్రత్యేక అలంకరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసి భక్తులకు ప్రత్యేక హారతులు ఇచ్చి ఆశీర్వచనాలు చేశారు. మహిళలు పలు రకాల పిండి 11,365,1008 ఒత్తులు వెలిగించి మెక్కలు చెల్లించుకున్నారు.



ఈకార్యక్రమంలో గ్రామల ప్రజలు, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**-అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 :** ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత,రాజ గౌడ్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అభినందనీయం

**-లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్**



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 10 :** నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ సహకారం అభినందనీయం లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు అన్నారు. సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నీటి వినియోగ సౌకర్యార్థం 1000 లీటర్ వాటర్ ట్యాంక్,పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు లయన్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్,డిసి మ్యాకల రమేష్,ఆడెపు రాంప్రసాద్ ల సహకారంతో మూడు బస్తాల అటుకుల బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు. రాబోయే కాలంలో లయన్స్ క్లబ్ సేవలను ప్రభుత్వ పాఠశాలల్లో మరింతగా విస్తృతంగా అందించాలన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో డయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,కోశాధికారి బెక్కం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,ఉపాధ్యక్షులు వాసం స్వామి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్,కాటిపెల్లి రాంరెడ్డి,ఆడెపు రాంప్రసాద్,సుదవేణి మురళి,నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనిల్,కట్ల నర్సయ్య,పారిపెల్లి శ్రీనివాస్, సాంబారు శ్రీనివాస్, మండల విద్యాధికారి రాఘవులు,ఉపాధ్యాయులు పొన్నం రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి సాహితి లోకానికి తీరని లోటు

**-న్యాయవాది అలాల శంకర్ రావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (10) :** ప్రముఖ రచయిత అందెశ్రీ మృతి సాహితి లోకానికి,తెలంగాణ రాష్టనికీ తిరనిలోటని న్యాయవాది అలాల శంకర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో సోమవారం శంకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరుగు తున్న ఉధ్యం లో అందెశ్రీ తన పాటల రచనలతో ఉధ్యమనికీ ఉపిరిని అందించి అనేక పాటలతో కళకళాకారులను,కవులను,మేదావులను ,ప్రజలను సంఘటితం చేసి ప్రత్యేక రాష్ట్రం ఎర్పాటు లో తనదైన భుమీకను పోశించారని,తను రచించిన పాటలలో తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ జననీ జయకేతనం అనే పాట చిరస్థాయిగా నిలుస్తుదని. అయన మృతి తెలంగాణ రాష్టనికీ తిరనిలోటనీ,అందె మృతిపట్ల ప్రగాడ సానుభూతి తెలియచేస్తూ భగవంతుడు వారికుంటుబ సభ్యులకు మనోదైర్యం ప్రసాదించాలని కోరారు.

# సాయి జీనియస్ హైస్కూల్‌లో "లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్- 2025"




**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 10 :** కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్‌లో సోమవారం సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ – 2025) వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్, సోషల్,లాంగ్వేజ్ విభాగాలకు సంబంధించిన సృజనాత్మక మోడళ్లు, ప్రాజెక్టులను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల ఆవిష్కరణా దృష్టి, ఆలోచనా శక్తి,ప్రదర్శన నైపుణ్యం సందర్శకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి. ఈ ఫెయిర్ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే వేదికను పొందారు అని తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు,మోడళ్లు సందర్శకులను ఆకట్టుకోవడంతో పాటు వారికి ప్రోత్సాహాన్నిచ్చాయి. ఉత్తమ ప్రాజెక్టులు, ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఉపాధ్యాయులకు సర్వే సర్టిఫికెట్స్ ఇవ్వాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (10) :** కుటుంబ సర్వేలో పనిచేసిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్ లు ఇవ్వాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీవో సిహెచ్ గణేష్ ను పి ఆర్ టి యు ఇబ్రహీంపట్నం మండల శాఖ తరపున సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయుల అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఎంపీడీవో ను కోరారు. మండలని నూతన ఎంపిడివో గా రావటం పట్ల శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు జి.అశోక్ , ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.చిన్నయ్య , మండల అసోసియేట్ అధ్యక్షుడు కె.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైరన్ల మోత...వీఐపీలను మరిపిస్తున్న గల్లీ లీడర్లు

**-పట్టించుకోని అధికారులు.. చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 10 :** అంబులెన్సులు, పోలీసులు, అగ్నిమాపక వాహనాలు, వీఐపీలు వెళ్లే సమయంలోనే వినిపించాల్సిన సైరన్ శబ్దాలు..ఇప్పుడు జగిత్యాల జిల్లా వీధుల్లో కొత్త ఫ్యాషన్ గా మారిపోయాయి. నిత్యం జిల్లాలో వివిధ వాహనాలకు సైరన్లు వేసుకుంటూ రోడ్లపై చక్కర్లు కొడుతున్నారు. లోకల్ గల్లీ లీడర్లు,చిన్న చిన్న రాజకీయ నేతలు, వారసత్వంగా వచ్చిన ప్రభావం చూపాలనుకునే యూత్ లీడర్లు తమ




వాహనాలపై సైరన్లు అమర్చుకుంటున్నారు.ఎక్కడైనా ట్రాఫిక్ కనబడితే గానీ..జనాలు గుమ్మికూడి ఉంటే గానీ.. వెంటనే సైరన్ ఆన్ చేసి వాహనాన్ని ముందుకు నడిపించేస్తున్నారు. మేము వస్తున్నాం.. దారి ఖాళీ చేయండి అన్నట్టుగా హల్చల్ చేస్తున్నారు. ఇదంతా చూసిన సాధారణ ప్రజలు ఆశ్చర్యపోతూ విసుగుపడుతున్నారు. అసలు అత్యవసర పరిస్థితుల్లోనే వినిపించాల్సిన సైరన్ శబ్దం ఇప్పుడు శక్తి ప్రదర్శనకు, హంగామాకు, ఆర్భాటానికి పావుగా మారిపోవడం తీవ్రంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**వీఐపిలను మరిపిస్తున్న గల్లీ లీడర్లు...**

ప్రభుత్వ వాహనాలకు, ప్రోటోకాల్ వాహనాలకు ఉండాల్సిన సైరన్లు గల్లీ లీడర్ల వాహనాలకు దర్శనం ఇస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళ్లలో రోడ్లపై సైరన్లు వేసుకుంటూ గల్లీ లీడర్లు నానా హంగామా సృష్టిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగించుకున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా పోలీసులు ప్రభుత్వ వాహనాలు కాకుండా ప్రైవేట్ వాహనాలు, గల్లీ లీడర్ల వాహనాలకు ఉన్న సైరన్లను తొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# తండ్రిని హత్య చేసిన కొడుకు...

**-పెళ్లి చేయడం లేదని తండ్రిపై కర్రలతో దాడి..**
**-దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన తండ్రి**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి, నవంబర్ 10 :** కని పెంచి పెద్దచేసిన ఓ తండ్రి పాలిట కన్న కూమారుడే యముడయ్యాడు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని దుబ్బవాడలో కన్న తండ్రినే ఓ కుమారుడు హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బవాడకు చెందిన ఎల్ల గంగనర్సయ్య (70)కు ఇద్దరు



కుమార్తెలు,ఓ కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు కాగా, కూమారుడికి వివాహం కాలేదు. గంగనర్సయ్య అతని కుమారుడు ఎల్ల అన్వేష్ తరుచుగా గొడవలు జరుగుతుండేవి.ఎల్ల అన్వేష్ డిగ్రీ, హెూటల్ మేనేజ్మెంట్ చేసి గత ఐదేళ్లుగా ఖాళీగా ఉంటున్నాడు. గత కొన్ని రోజులుగా తనకు పెళ్లి చేయాలని అన్వేష్ తన తండ్రి గంగనర్సయ్యపై ఒత్తిడి చేస్తున్నాడు. గంగనర్సయ్య తన కుమారుడికి వివాహం చేయాలని పలు ప్రయత్నాలు చేసిన అవి విఫలమయ్యాయి. నవంబర్ 9 ఆదివారం ఉదయం 5 గంటలకు అన్వేష్ తన తండ్రితో వాగ్వాదానికి దిగాడు. వాగ్వాదంలో అన్వేష్ తన తండ్రి గంగనర్సయ్య తలపై కర్రతో విచక్షణారహితంగా దాడి చేయగా, తీవ్ర రక్తస్రావం అయ్యి గంగనర్సయ్య అక్కడే పడిపోయాడు. దాడి చేసిన అనంతరం అన్వేష్ తన చిన్నబావ ఆరుముల్ల నరేష్కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని చెప్పాడు. దీంతో గంగనర్సయ్య చిన్న కుమార్తె ఆరుముల్ల హారిక ఆమె భర్త ఆరుముల నరేష్ లు ఇంటికి చేరుకొని గంగనర్సయ్యను వెంటనే మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆస్పత్రికితరలించారు. సంఘటన స్థలాన్ని మెట్పల్లి సీఐ, ఎస్ఐలు సందర్శించారు. గంగనర్సయ్య నిజామాబాద్ లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుని కుమార్తె ఆరుముళ్ల హారిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపేద విద్యార్థుల జీవితాలకు భద్రత ఏది?

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**-విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వ చెలగాటం**
**-జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో 17 మంది విద్యార్థులకు అస్వస్థత పై స్పందించిన ఎమ్మెల్యే**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 10 :** రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘటనలతో పేద విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా, రేవంత్ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రలో ఉందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన



విలేకరులతో మాట్లాడుతూ.. జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో 17 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్ఘటనపై గర్హనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది విద్యార్థులు అస్వస్థతకు గురవగా, కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి నిమ్మకు నీరు ఎత్తనట్టుగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఇటీవల రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని వంగర గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువక ముందే మరో విషాదం జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే రేవంత్ రెడ్డి తన వైఫల్యానికి నైతిక బాధ్యత వహించి తక్షణమే గురుకుల పాఠశాలలను ఆదుకోవాలని అని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేచి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సురక్షిత భోజన వసతి, వైద్య సదుపాయాలు కల్పించాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. పేద పిల్లల భవిష్యత్తు అంధకారంలో మునిగిపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి లేకపోతే ప్రజల తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయంకు సహకరించాలి

**-ఇబ్రహింపట్నం విద్యుత్ ఇంజనీర్ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (10) :** విద్యుత్ సరఫరాలో అంతరాయంకు సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం విద్యుత్ ఇంజనీర్ సతిష్ సోమవారం అన్నారు.ఈసందర్భంగా అయాన మాట్లాడుతూ గోదుర్ గ్రామంలోని పెద్ధ సబిస్టేషన్132/33 కెవి నుండి యామపూర్, వేములకుర్తి సబిస్టేషన్ కీ వచ్చే 33 కెవి గోదుర్ ఫీడర్ లో చెట్ల కొమ్మలు కొట్టడం జరుగుతున్నందున మంగళవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యహ్నం 02:00 గంటల వరకు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, తిమ్మాపూర్, తండా, యామాపూర్,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, భర్తీపూర్, మూలరాంపూర్ గ్రామాల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించలని ఎఇ కోరారు.

## ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామస్తుల నిరసన



**చురకలు విలేకరి,వెల్గటూర్,నవంబర్ 10 :** వెల్గటూర్ మండలంలోని పాశిగామా గ్రామస్తులు ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద 40 ఇండ్లు ముంపు గురవుతున్నాయని, వెంటనే తమకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ తో ఇండ్లలోకి పాములు, తేళ్లు వస్తున్నాయని, తమ ఇండ్లు కూలిపోయే దశకు చేరుకున్నాయని, వెంటనే 10 ప్రభుత్వం 40 ఇండ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందని, ఇప్పటికైనా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి తమ గోసను అర్థం చేసుకొని ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. లేనిపక్షంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఉద్యమంలా మళ్లీ ఆందోళనలు చేస్తామన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 10 :** ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్మపురిలోని కనులాపూర్ రోడ్డులో గల ఎస్ఎచ్ గార్డెన్లో డాక్టర్ భాస్కర్ మడేకర్ నేత్ర వైద్యశాల రేకుర్తి సౌజన్యంతో, రేకుర్తి వైద్యశాల వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్ సహాయంతో శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించి అందులో 47 మందికి మోతే బిందువును గుర్తించి శస్త్ర చికిత్స అవసరమని వారిని గుర్తించి హాస్పిటల్ బస్సులో సోమవారం తీసుకొని వెళ్లారు. పరీక్షలు నిర్వహించిన తదుపరి రేపు వారికి శస్త్ర చికిత్సలు జరిపి తిరిగి ఎల్లుండి వారిని రేకుర్తి ఆస్పత్రి బస్సులోనే ధర్మపురిలో చేర్చడం జరుగుతుందని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్ణ రావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్, డీసీలు జక్కు రవీందర్, డాక్టర్ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్లు వొజాల మోహన్, రంగ హరినాథ్, కట్ట శ్రీహరి, ఎల్సిఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్. అప్పల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటు

-తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఏక దాటికి తీసుకురావడానికి సాహిత్య ఉద్యమం ఎంతో ఉపయోగపడింది
-జయ జయహే జయహే తెలంగాణ అనే పాట విశేషమైన గుర్తింపు తీసుకొచ్చింది



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 :** ప్రజా గాయకుడు ప్రముఖ రచయిత అందే శ్రీ సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని ఏజిపి పసుల కృష్ణ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజాకవి అందెశ్రీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏజీపీ పసుల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఏక దాటికి తీసుకురావడానికి సాహిత్య ఉద్యమం ఎంతో ఉపయోగ పడిందన్నారు.విప్లవ గాయకుడు గద్దర్, గోరటి వెంకన్న తరువాత అందే శ్రీ పాత్ర ఆశేషమైంది.ప్రజలను కవులను ఎంతో ప్రోత్స హించింది అన్నారు, అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో నిప్పురవ్వ రగిలించినాడన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జయ జయహే జయహే తెలంగాణ అనే పాట విశేషమైన గుర్తింపు తీసుకొచ్చిందన్నారు ఆ పాటకు ఎంతో గుర్తింపు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం అధికారిక గేయంగా గుర్తించలేదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అట్టి గేయాన్ని తెలంగాణ రాష్ట్ర జాతీయగీతం గా ప్రకటించి అందెశ్రీకి మన ప్రభుత్వం గౌరవం ఇచ్చిందన్నారు.తరం తరం వెళ్లి పోతున్నందున ఈ తరానికి చెందిన మనం వారిని స్ఫూర్తిగా తీసుకుందాం అన్నారు.ఆయన మరణించడం తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం ఆయన ప్రకటించారు.బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ,అందెశ్రీ మరణించడం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటన్నారు. ప్రజా సాహిత్యాన్ని ప్రజలకు అందించడంలో అందెశ్రీ కీలకపాత్ర పోషించారని ప్రకృతి కవిగా పేరు తెచ్చుకున్నారని స్వరాష్ట్ర సాధన కు జాతిని జాగృతం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. చదువు లేకపోయినప్పటికీ.. ధిక్కార స్వభావం ద్వారా ఆయన కవిగా మారారని తన పాటలతో.. తన గేయాలతో విశేషమైన పేరు తెచ్చుకున్నారన్నారు.మాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రతినిధి రొడ్డ రామచంద్రం మాట్లాడుతూ అందెశ్రీ పేద కుటుంబానికి చెందినవాడు. తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారని తినడానికి తిండి ఉండేది కాదు. అలాంటి కుటుంబంలో పుట్టిన అతడు చిన్నప్పుడే వారి ఊర్లో ఉన్న మోతుబరి రైతు వద్ద పశువుల కాపరిగా చేరాడు. పశువులను కాస్తూనే పాటలు పాడేవాడు. ప్రకృతిని దగ్గరగా చూస్తూ కవిత్వాన్ని అల్లుకునేవాడు..ప్రజా సమస్యలపై పాటలు పాడేవాడు. మనిషి జీవితం గురించి ఆయన రాసిన పాటలు ఎంతో పేరు సంపాదించి పెట్టాయన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం లేబర్తి గ్రామంలో అందెశ్రీ జన్మించారు అందెశ్రీలో ప్రశ్నించే స్వభావం అధికంగా ఉండేదన్నారు "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" విశేషమైన గుర్తింపు తీసుకొచ్చింది.ఎన్నో పాటలను..ఎన్నో కవితలను ఆయన రూపొందించార న్నారు.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎడ్ల రాజకుమార్, బీసీ నాయకులు ద్యాప దేవయ్య యాదవ్ పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య నాయకులు కదిరే శ్రీనివాస్ గౌడ్,మీసం రాజ్యం,చకినాల కృష్ణ , దుంపెన రమేష్,, లాల్ మొహమ్మద్, ఉప్పుల రవి, సిరిపురం మహేందర్, గుండాడి వెంకట్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ రమేష్ యాదవ్, తదితరులు పాల్గొని అందెశ్రీ కి నివాళులర్పించారు.

# మత్స్యకారుల సంఘాలకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ

-మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
-ప్రాజెక్టులలో చెరువులలో కుంటలలో చేపల సంపద పెరిగింది సమృద్ధిగా రాష్ట్రంలో చేపలు లభిస్తున్నాయి
-ఏజీపీ పసుల కృష్ణ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 :** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎజిపి పసుల కృష్ణ పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివారులోని జక్కుల చెరువులో ఆదివారం మత్స్య శాఖ జిల్లా అధికారి సౌజన్యతో ఏ జి పి పసుల కృష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ ఎఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి లతో, కలిసి చేప పిల్లలను ఆదివారం వదిలారు.ఈ సందర్భంగా ఎ జిపి పసుల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మత్స్యకారుల సొసైటీలను బలోపేతం చేసి వారికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉండడం కోసం ఆర్థికంగా ఎదిగి ఆర్థిక స్వలంబన జరగాలని వందశాతం రాయితీతో చేప పిల్లలను అందిస్తుందని అన్నారు.మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారుల సంఘాలు ఆర్థిక స్వలంబన ద్వారా అభివృద్ధి చెందాలని సదుద్దేశంతో ఉచితంగా చేపల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేప పిల్లలను పెంచుకొని మత్స్యకారులు అబివృద్ధి చెందడానికి ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,. తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లలను మత్స్యకారుల సంఘానికి ఇవ్వడం వల్ల రాష్ట్రంలోని ప్రాజెక్టులలో చెరువులల్లో కుంటలల్లో చేపల సంపద పెరిగిందన్నారు.రాష్ట్రంలో అన్ని జిల్లాల లో చేపలు సమృద్ధిగా లభిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.మత్స్యకారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు దేవదాస్ జిల్లా డైరెక్టర్ పని శివరామకృష్ణ మత్స్యశాఖ అధికారులు కిరణ్ సతీష్ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి,కదిరే శ్రీనివాస్ గౌడ్,ఎడ్ల రాజకుమార్, ఎఫ్ సి ఎస్ ప్రెసిడెంట్ చింతల పోచయ్య, క్యాషియర్ ఎం సుధాకర్, డైరెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా పోలుదాసరి సాయి కుమార్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, నవంబర్ 10 :** కమాన్ పూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జూలపల్లి గ్రామానికి చెందిన పోలు దాసరి సాయికుమార్‌ను నియమించి నట్లు ఆ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ తెలిపారు.ఈ మేరకు కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. నూతన మండల అధ్యక్షులుగా నియమితులైన సాయి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీల హక్కుల కోసం..సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలో బీసీ సంక్షేమ సంఘం అభ్యున్నతి కోసం పాటుపడుతానని వెల్లడించారు. తన పై ఎంతో నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా నియమించినందుకు, తనకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయి కుమార్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా నియామకం పట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# 'మాయావినోదం'లో మేజిక్ రాజా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి జరిగిన 'మాయావినోదం' మేజిక్, మిమిక్రి, మైమ్ ముగింపు వేడుకలలో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా పాల్గొన్నారు. శుక్రవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలలో ఆదివారం రాజా హాజరై ఫ్లాష్ మేజిక్ ప్రదర్శించి, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహా రెడ్డి,ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాల కృష్ణ,కార్యక్రమ నిర్వాహకులు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ,జీవీఎన్ రాజు,మల్లం రమేష్,సామల వేణు, మిమిక్రీ శ్రీనివాస్,మైమ్ మధు,కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్ ను అందుకున్నారు.కాగా ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్రం నుండి కొద్దిమంది కళాకారులను మాత్రమే ప్రదర్శనల కోసం ఎంపిక చేయగా..వారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మేజిక్ రాజాకు మాత్రమే అవకాశం దక్కడం విశేషం.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్,స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం,నియర్ అండ్ డియర్,గోదావరి సరిగమలు,రామగుండం యూట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు రాజాకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు గ్యాసు పొయ్యి వితరణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 10 :** పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టడానికి ప్రభుత్వం ఇంతవరకు గ్యాసు పొయ్యిని మంజూరు చేయలేదు. బడిలో మధ్యాహ్నం భోజనంను కట్టెల పొయ్యి మీదనే తయారు చేసేవారు. కట్టెల పొయ్యి పొగమూలంగా వంటవాళ్ల ఆరోగ్యం చెడిపోయేది. అప్పుడప్పుడు వంటకాలు కూడా పొగచూరేది. ఈ సమస్యను అధిగమించడానికి కమల ఫౌండేషన్ అధ్యక్షుడు, పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వేంకటేశ్వర్లు ముందుకు వచ్చారు. మండలంలోని మూలసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ కొరకు గ్యాసు పొయ్యి, సిలిండరు, ప్రెసర్ కుక్కర్ ను కమల ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వేంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ కు అందించారు. అలాగే బడి పిల్లలకు పోషకాహారాన్ని అందించడానికి, ఒక నెలకు సరిపోయే నిత్యావసర వంట సరుకులను వంటవాళ్లకు వితరణ చేశారు. ఇటీవలనే సాదుల వేంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ద్వారా మూడు తరగతి గదులను విద్యుదీకరించి గాలిపంకలను బిగించారు. తన తల్లి పేరున ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ కమల ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వెంకటేశ్వర్లుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ ఉపాధ్యాయులు దబ్బెట రాములు, లోకిని సదానందం, మానుపాటి రాజన్న, కూకట్ల తిరుపతి, గర్రెపల్లి రమ, జూపాక రజిత తదితరులు పాల్గొన్నారు

# ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తాం

**-కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమే**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ముత్తారం)నవంబర్ 10 :** రైతులు పండించిన ప్రతి వరిగింజను కొనుగోలు చేస్తామని ఇది రైతు ప్రభుత్వం అని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. సోమవారం ముత్తారం మండలంలోని మచ్చుపేట,మైదంబండ, హరిపురం, కేషన్ పల్లి,ముత్తారం, అడవిశ్రీరాంపూర్,ఖమ్మంపల్లి, గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ.ఎం.సి చైర్మన్ వైనాల రాజు,ముత్తారం పి.ఏ.సి.ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ



బాలాజీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి దాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు.ప్రభుత్వం మద్దతు ధరతో రైతులకు మేలు చేసే విధంగా గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి రైతుకు సౌకర్యకరంగా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న వరి ధాన్యానికి క్వింటాల్ కి 500 రూపాయల బోనసిచ్చిన ఘనత భారతదేశంలో తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తాలుతప్ప పేరుతో క్వింటల్ కి ఐదుకిలోల వరకు కోత విధించేవారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్ కే వాజీద్ పాషా, మాజీ సర్పంచులు వేల్పూరి సంపత్ రావు,గోవిందుల పద్మ ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోల్నేని బచ్చం రావు,జాగిరి సమ్మయ్య,అరెల్లి శ్రీనివాస్, సిద్ధం మురళి కృష్ణ, గూగులోతు ప్రవీణ్ నాయక్, ఏ ఈ ఓ హారిక,సిసిలు ఎల్లమ్మ, తిరుపతి,కవిత,రాధిక తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ బలోపేతమే అందరి ధ్యేయం

**-బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకిల్ల రాజనర్సయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 10 :** బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా సమీక్షసమావేశం పెద్దపల్లి జిల్లాపార్టీ కార్యాలయంలో జిల్లాఅధ్యక్షుడు ఇరుకుల్ల రాజనరయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రాజనరయ్య మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ బలోపేతంచేసే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు.జన కళ్యాణ్ దివస్ కార్యక్రమాన్ని ప్రజలనుండి సేకరించి పార్టీకి ఆర్థిక నిధులు సమకూర్చలని కోరారు ఈరోజు బీఎస్పీ పార్టీలో పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగిగా పనిచేసి పదవి విరమణ చేసిన పెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకురి రమేష్ ఈరోజు బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా రాజనరయ్య సమక్షంలో చేరారు మరియు మహిళ నాయకురాలు కడవేర్ల వరలక్ష్మీ కూడా బిఎస్పీలో చేరారు.బొంకురి రమేష్ ని బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా నియమించడం జరిగినది.ఈ సమావేశంలో జిల్లా మాజీ



అధ్యక్షుడు గొట్టే రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు,రామగుండం అసెంబ్లీ ఇంచార్జీ జింక ఉదయ్, అధ్యక్షుడు జనగామ లింగయ్య,పెద్దపల్లి అసెంబ్లీ బొంకురి దుర్గయ్య ,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ ,కోశాధికారి మల్లరపు రవీందర్ పెద్దపల్లి అసెంబ్లీ మహిళ కన్వీనర్ కల్వల శోభ ,పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన గొల్లపల్లి విద్యార్థిని

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 10 :** టి సాట్ నెట్ వర్క్ మరియు తెలంగాణ స్టేట్ గజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినిని ల్యాగల త్రిపుర రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు గొల్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ తెలిపారు.సోమవారం సిరిసిల్లలోని గీతా నగర్ జడ్ పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో గొల్లపల్లినీ ఉన్నత



పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ల్యాగల త్రిపుర ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని త్రిపురకు తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్ , ఎల్లారెడ్డిపేట మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద , నెహ్రు నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యరేఖ లు ప్రశంసా పత్రం అందించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రథమ బహుమతి సాధించాలని సూచించారు. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన తమ విద్యార్థిని త్రిపుర ను గ్రామ జడ్ పీ హెచ్ ఎస్ రాచర్ల గొల్లపల్లి ప్రధానోపాధ్యాయులు పి.మురళీధర్ , ఉపాధ్యాయ బృందం అభినందించి రాష్ట్రస్థాయిలో కూడా ప్రథమ స్థానం పొందాలని ఆకాంక్షించారు.

# అందెశ్రీ మృతికి ప్రగాఢ సంతాపం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 10 :** జయ జయహే తెలంగాణ జనని జయకేతనం గీత రచయిత అందెశ్రీ గారు పరమపదించడం పట్ల తెలంగాణ వివేక రచయితల సంఘం ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా తెలంగాణ



వివేక రచయితల సంఘం అధ్యక్షుడు డా. వాసరవేణి పర్శరాములు నవంబర్ 10 న మాట్లాడుతూ అందశ్రీ గారితో తనకు అనుబంధం ఉందని,ఒక ఆత్మీయుడిని కోల్పోయామని, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంతాపం తెలిపినవారిలో తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షుడు శివాల భక్తర్, జిల్లా కార్యదర్శి దుంపెన రమేష్, సలహాదారులు డా.జనపాల శంకరయ్య, ఇమ్మడోజు మహేందర్, రచయితలు ఫణి లక్ష్మణ్, వాసరవేణి దేవరాజు, బార ధనరాజ్,గుండెల్లి నీలకంఠం తదితరులు సంతాపం తెలిపారు.

## అందెశ్రీ మరణం..

## తెలంగాణ సాహితీలోకానికి తీరని లోటు

**-కాంగ్రెస్ నేత ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 10 :** ప్రముఖ కవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అందెశ్రీ మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తన సాహిత్యంతో తెలంగాణ ప్రజలను ఉద్యమం వైపు కదిలించి, స్వరాష్ట్ర ఉద్యమ సాధనలో అందెశ్రీ పాత్ర మరువలేనిదని అన్నారు. సాహితీరంగం ఉన్నంత కాలం ప్రతి ఒక్కరి గుండెల్లో ఆయన చిరస్థాయిగా మిగిలిపోతారని ప్రణవ్ అన్నారు.

## లైవ్ సర్టిఫికెట్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**-జి.ఎం, కమిషనర్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 10 :** ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు ఏర్పాటుచేసిన క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సీఎంపిఎఫ్ కమిషనర్ హరిపచౌరి లు అన్నారు.సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, గోదావరిఖని శాఖ, సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించనున్న శిబిరాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సీఎంపిఎఫ్ కమిషనర్లు హరిపచౌరి, డాక్టర్ కె.గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైవ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని, దానిని మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి సంస్థ వారు సంయుక్తంగా కలిసి పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి రెండు రోజులపాటు ఈ క్యాంపును పెట్టడం జరిగిందని, లైవ్ సర్టిఫికెట్ ను మొబైల్ ఉమంగ్ (UMANG) అనే యాప్ ద్వారా చేసుకొనుటకు అవకాశం కలదని, ఉద్యోగ విరమణ పొంది పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు ఎవరైనా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఈ క్యాంపు మంగళవారం కూడా ఇక్కడ కొనసాగించడం జరుగుతుందని ఇట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం అధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తోపాటు ఇతర అధికారులు, సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపట్నంలో గంజాయి పట్టివేత

**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 10 :** ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో సోమవారం ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన తగరపు రాజు అనే వ్యక్తి స్కూటీని పోలీసులు తనిఖీ చేయగా 130 గ్రాముల లభ్యమైంది. ఈ సందర్భంగా ఎస్ఐఐ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వాహన తనిఖీల్లో భాగంగా తగరపు రాజు అనే వ్యక్తి వాహనం నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి విక్రయించినా, సరఫరా చేసినా, సేవించినా పోలీసులకు సమచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతోంది

## -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 10 :** మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నేరబోతోంది అని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.సికింద్రాబాద్-బల్లార్షా రైలు మార్గంలో, కాజీపేట వైపు ఎలక్ట్రిక్ పోల్ నంబర్ 261/12 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఈ అభ్యర్థనను గుర్తించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ , వెంటనే స్పందించి రైల్వే అధికారిణి అశ్విని వైష్ణవ్ కి మరియు దక్షిణ మధ్య రైల్వే జీఎంకి లేఖ పంపారు.దీని మేరకు రైల్వే శాఖ అధికారులు లొకేషన్‌ను పరిశీలించి, ఆ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి (సాంక్షన్) మంజూరు చేశారు.ఈ ఎఫ్ఓబీ నిర్మాణం పూర్తయితే హమాలి వాడ,సూర్యనగర్,తిలక్‌నగర్, రాజీవ్ నగర్, గోపాలవాడ, సప్తగిరి కాలనీ, అశోక్ రోడ్డు, వేముల బస్తీ, దొరగారి పల్లె ప్రాంత ప్రజలకు రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయి.ఈ పనులు వచ్చే ఏడాది డిసెంబర్ లోపే పూర్తవుతాయని ఎంపీ తెలిపారు.ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం మంచిర్యాల పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు అవుతుందని అన్నారు."ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తై ప్రజలకు ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ పై జిఎం సమీక్షా సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 10 :** సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ భారత్ 2025 నేరాల గురించి అధికారులతో, ఆర్జీ.1 ఏరియా సిబ్బందితో సోమవారం సాయంత్రం సింగరేణి జిఎం లలిత్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు . అదేవిధంగా వర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించటం జరిగింది. జియం లలిత్ కుమార్ మాట్లడుతూ సైబర్ సెక్యూరిటీ, సైబర్ జాగృత్ నేరాల గురించి ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితం లో తెలుసుకోవలసిన ముఖ్య విషయం అని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 6000 వేల పైగా కంప్యూటర్లను వాడుతున్నామని, సుమార్ 350 కిలో మీటర్ల దూరం కమ్యునికేషన్ నెట్ వర్క్ విస్తరించి ఉందన్నారు ఇంతటి విస్తృత కమ్యునికేషన్ నెట్ వర్క్ వ్యవస్థ ఉన్నప్పటికీ ఎక్కడ కూడా ఎలాంటి సైబర్ సెక్యూరిటీ సంబందించిన సమస్య తలెత్తా కుండా ఐ.టి డిపార్ట్ మెంట్ ఎప్పటి కప్పుడు పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీకి తోడు సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని, ప్రతి రోజు సైబర్ నేరస్తుల చేతిలో అమాయక ప్రజలు మోసానికి గురవుతున్నారని దీనికి కారణం వారికి సరైన అవహగన లేక పోవటం అని, ప్రతి ఒక్కరు కూడా కంపెని విలువైన విషయాలు గాని లేదా వారి నగదు సంబందించి పర్సనల్ డేటా ను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయా ముజుందార్, ఎఐటియుసి, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, యస్.ఓ. టు జియం చంద్రశేఖర్, డి.జిఎం (ఐ.టి) కార్పోరేట్. యన్ శ్రీనివాస్, ఐ.టి మేనేజర్ నానపెర్నాన్ వీస్, ఎజంట్స్ యల్ రమేష్, పివో రమేష్ బాబు, ఎసియంవో డాక్టర్ అంబిక, ఏరియా ఇంజనీర్ రామ్ మోహన్ రావు, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, లా అధికారి అఫ్రిన్ సుల్తన, ఐ.టి మేనేజర్ రాజేష్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్ మరియు ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాంప్రదాయ రీతిలో కార్తీక సోమవార వేడుకలు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక సోమవారం క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. కార్తీక మాసాంతర్గత పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ అధికమైంది. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతూ, ఈ మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం పురాణ పఠనం, శ్రవణం, దీపారాధనం, దీప దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం కాగా, ప్రధానంగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది నదీ స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాల కోసం భక్తులు రావడం ఆనవాయితీ.

**కార్తీక సోమవార ప్రత్యేకత:**

కార్తీక సోమవారం పర్వదినానికి ప్రత్యేకత ఈ ఉంది. శివునికి కార్తీక సోమవారం అత్యంత ప్రియ కర మైన దినం. జాతికుల రహితంగా ఈరోజంతా ఉపవాసం ఉండి నదీ స్నానమాచరించి, శక్తికొద్దీ దాన ధర్మాలు చేసి, శివుని బిల్వ పత్రాలతో పూజించి, అభి షే షేకించి, అధమంగా రాత్రి నక్షత్ర దర్శన అనంతరం భుజించి, భుజించి రాత్రంతాజాగరణ చేసి, పురాణ శ్రవణం గావించాలని పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. సోమవారం శివపూజ చేస్తే కైలాస ప్రాప్తి, విష్ణుపూజ గావిస్తే వైకుంఠ ప్రాప్తి కలగగలదని స్కంద పురాణం చెపుతున్నది. సోమవారం శివాలయాలలో ఆవునేయితో, కొబ్బరి నూనెతో, అవిసె నూనెతో, విప్పనూనెతో అధమంగా ఆముదంతో దీపాలు వెలిగించాలని శాస్త్ర వచనం. ఈ నేపథ్యంలోనే నదీస్నానం, దైవ దర్శనార్థం భక్తులు క్షేత్రానికి ఆరుచెంచారు. ఉదయాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థానంలోని ప్రధానాలయాలకు తరలి వెళ్ళారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో పవిత్ర నదీ జలాలను తెచ్చి స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగా నంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజు, ప్రసన్నాంజనేయ శ్రీరామ లింగేశ్వరాలయాలలో ఉదయం 5గంటల నుండి ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణాసక్తులైన భక్తులు పాల్గొన్నారు. మొక్కులు తీర్చు కున్నారు. దేవస్థానంలోని ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలొనరించారు. భక్తిపార్వ్యంతో ముత్తయిదువలు ఉసిరిక చెట్టుచుట్టూ సనాత అచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. ఉసిరికలను దానం చేసుకున్నారు. విష్ణు అర్పణ కై వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో రొప్పులలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగే శ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలు ఆచరించారు. పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయసిద్ధ పూజలను నిర్వహించారు.



## ప్రజాకవి అందెశ్రీకి ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 10 :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ చౌరస్తా వద్ద ప్రజాకవి అందెశ్రీ మృతికి సంతాపం తెలపుతూ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రజాకవి ప్రకృతి కవిగా పేరుపొందిన డా. అందెశ్రీ మరణం సాహితీ లోకానికి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటన్నారు. చదువు లేకపోయినా గౌరవ డాక్టరేట్ పొందటమే కాక తన పాటల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన కవి అని సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఒక గొప్ప రచయితగా ఎదిగిన ఆయన జీవన ప్రస్థానం నేటి తనానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు,అక్కిన పెల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్, ఎడసుల వెంకట్ రెడ్డి,వేముల పోచమల్లు, సత్యనారాయణ, బండారి మల్లికార్జున్, తునికి అంజన్న,విఠల్,నారెందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ ఎన్నారై పాలసీ రూపకల్పనకు ఢిల్లీ, కేరళ పర్యటనలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 10 :** తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర ఎన్నారై పాలసీ రూపకల్పనలో భాగంగా ఢిల్లీ. కేరళ రాష్ట్రాల్లో అధ్యయన పర్యటనలు నిర్వహించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ అంబాసడర్ డా.బి.ఎం. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయ కార్మికుల భద్రత, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం.. పలు రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలను అధ్యయనం చేయడం ఈ పర్యటనల ప్రధాన లక్ష్యమని వారు వివరించారు. ఈ క్రమంలో నవంబర్ చివరి వారంలో ఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులను కమిటీ సభ్యులు భేటీ అవుతారు. డిసెంబర్ రెండవ వారంలో కేరళ పర్యటన సందర్భంగా, అక్కడి ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం అమలు చేస్తున్న 'నోర్కా' వంటి సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించనున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే తూకం చేపట్టాలి

### -మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి,రాయికల్,నవంబర్ 10 :** ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే తూకం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ మ్యచర్ బాక్స్ పనిచేయక పోవడంతో ధాన్యం తూకంలో ఆలస్యం జరుగుతుందని రైతులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. ఐకేపి సెంటర్ ను సందర్శించి గన్ని బ్యాగులు రాలేదని తెలుసుకొని అధికారులు,రైస్ మిల్లర్లతో మాట్లాడి గన్ని బ్యాగులను వెంటనే తీసుకురావాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో మ్యచర్ బాక్స్ అందుబాటులో ఉంచి ధాన్యం తూకం వేయాలని ఐకెపి అధికారులను ఆదేశించారు. అనంతరం రాయికల్ పట్టణంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సాంబార్ శివ కుటుంబ సభ్యులను, సౌదీలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుతారి ధర్మయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి గారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,కొయ్యడి మహిపాల్, మంద రమేష్, దాసరి గంగాధర్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, నరేష్,శివ,ఎద్దండి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కవితలో కాలం పలికిన స్వరం ...అందెశ్రీ

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**



తెలుగు నేలపై తన గొంతుతో, తన గీతాలతో ప్రజల గుండెల్లో నినదించిన పేరు అందెశ్రీ. అసలు పేరు అందె ఎల్లయ్య. విద్యా ప్రక్రియలో అడుగుపెట్టక పోయినా, ప్రజల మనస్సుల్లో పరితుడైన కవి ఆయన. నిరక్షరాస్యుడైనప్పటికీ తన హృదయాన్ని కవిత్వంగా మార్చుకొని, తెలంగాణ భూమి, దాని భాష, దాని మనుషులు, దాని పోరాటాలకు స్వరం ఇచ్చిన అపూర్వ గేయకవి అందెశ్రీ. 1961 జూలై 18న అప్పటి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో ఆయన జన్మించారు. బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా పెరిగారు. చదువు లేకపోవడం ఆయన కవిత్వానికి అడ్డంకి కాలేదు. గొర్రెల కాపరిగా, తాపీ పనికూలీగా జీవనం సాగించిన ఈ కవి, తన అంతరంగంలోని వేదనను, ప్రకృతి పట్ల ప్రేమను, మానవతా విలువలను గీతాలుగా మలచాడు.నిజామాబాద్ ప్రాంతంలో తాపీ పని చేస్తున్నప్పుడు ఆయన పాటలు విన్న శృంగేరి మఠానికి చెందిన శంకర్ మహారాజ్ ఆయనను చేరదీసి, ఆయన ప్రతిభను వెలికితీశారు. ఆ పరిచయమే కవి జీవితాన్ని మలుపుతిప్పింది. అక్షరాలను నేర్చుకోకపోయినా, అక్షరాలకు అర్థం చెప్పిన కవి ఆయన. తన ఆశు కవిత్వం, స్వతంత్ర వాక్యనిర్మాణం, అంతర్భావం ఆయనను ప్రజాకవిగా నిలబెట్టాయి.తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న రోజుల్లో, అందెశ్రీ గీతాలు ప్రజల్లో ఉత్సాహం నింపాయి. ఆయన గీతం "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" తెలంగాణ రాష్ట్ర గీతంగా గుర్తింపు పొందడం చారిత్రక ఘట్టం. ప్రతి విద్యాసంస్థలో, ప్రభుత్వ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయాన్నే ఆ గీతం ప్రతిధ్వనించడం ఆయన కవిత్వం ప్రజల్లో పొందిన స్థిరమైన స్థానం యొక్క సాక్ష్యం.అందెశ్రీ రచనల్లో మట్టి వాసన, మనిషి శ్వాస, భాష సౌందర్యం మిళితమై ఉంటాయి. ఆయన గీతాలు కేవలం వినోదం కోసం కాదు, అవి ప్రజల ఆత్మగీతాలు ౹ చైతన్యరాగాలు. "మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు" అనే గీతం (ఎర్ర సముద్రం సినిమా) సమాజంలో నశిస్తున్న మానవత్వంపై ఆయన ఆవేదనను ప్రతిబింబిస్తుంది. ఈ గీతాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు తెలుగు సిలబస్‌లో చేర్చడం ఆయన కవిత్వానికి లభించిన అంగీకారానికి చిహ్నం."పల్లె నీకు వందనములమ్మో", "గలగల గజ్జెల బండి", "కొమ్మ చెక్కితే బొమ్మరా" వంటి పాటలు ఆయన సృజనలోని గ్రామీణ రసాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రతిఫలిస్తాయి. "జనజాతరలో మన గీతం", "యెల్లిపోతున్నావా తల్లి" వంటి పద్యాలు ఆయన లోని మానవతా కవి స్వభావానికి ఉదాహరణలు.2006లో వచ్చిన 'గంగ' సినిమాకు ఆయన రాసిన పాటకు నంది పురస్కారం లభించింది. అదే సంవత్సరం నుంచి ఆయన పేరు రాష్ట్ర సరిహద్దులను దాటి ప్రతిధ్వనించింది. ఆయన ప్రతిభను గుర్తించిన కాకతీయ విశ్వవిద్యాలయం 2008లో గౌరవ డాక్టరేట్ అందజేసింది. ఆ తర్వాత అమెరికాలోని అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్, వాషింగ్టన్ డి.సి. వారిచే ఆయనకు గౌరవ డాక్టరేట్, లోకకవి బిరుదు లభించాయి.మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర విశిష్టమైనది. తెలంగాణ ధూంధాం కార్యక్రమ రూపశిల్పిగా ప్రజల్లో సాంస్కృతిక చైతన్యం రగిలించిన కవి ఆయన. ఆయనే ప్రజా గీతాల రూపంలో ఉద్యమానికి ఊపిరి పోశాడు. 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును పద్మశ్రీ పురస్కారం కోసం ప్రతిపాదించింది. 2025 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు రూ. కోటి నగదు పురస్కారం అందజేయడం ఆయన సాహిత్య కృషికి లభించిన గౌరవం.అందెశ్రీ సాహిత్యం మట్టిలోనుంచి మొలిచినది. అది భాషలో, బతుకులో, బంధాలలో, బతుకుబాటలో దాగి ఉన్న మానవ వేదనను ప్రతిబింబిస్తుంది. కవిత్వం అనేది పుస్తకాలలో ఉండే అక్షరం కాదని, పల్లెలో వినిపించే గళమని ఆయన నిరూపించారు. తన గీతాలతో తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు రూపం ఇచ్చిన ఆయనకు, కవి కాకుండా ప్రజా భావజాలానికి ప్రతినిధి అనే విశేషణం సముచితమవుతుంది.సాహిత్య సృష్టులు ఆయన జీవితం ౹ ఆయన గీతాల్లో జలజీవన వేదన ఉంది, పల్లెల మనసు ఉంది, తెలంగాణ ఆత్మ ఉంది. నవంబర్ 10, 2025న ఆయన పరమపదించినా, ఆయన స్వరం తెలంగాణ మట్టి, గాలి, జలంలో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.అందెశ్రీ కవిత్వం ౹ తెలంగాణ గళం, ప్రజల హృదయం.

# సత్ప్రవర్తన కలిగి ఉండాలి




**చురకలు విలేఖరి,కరీంనగర్, రూరల్, నవంబర్, 10 :** కరీంనగర్ రూరల్ మండలంలోని గతంలో కేసుల లో నమోదైన అనుమానిత వ్యక్తులను హిస్ట్రీ షీటర్ లను సోమవారం పోలీస్ స్టేషన్కు పిలిపించి ఇక నుండి జాగ్రత్తగా ఉండాలని మరియు సత్రృవర్తన కలిగి ఉండాలని మరలాఎటువంటి కేసులలో ఉండకూడదని మరియు తమ కుటుంబమును జీవితాలను నష్టపరచవద్దని వారికి పలు సూచనలు రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఇచ్చారు. ఈ మధ్యకాలంలో గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు త్రాగి కొందరు వ్యక్తులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారి యొక్క కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని కావున అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని మరియు మీతో పాటు మీ గ్రామాలలో నివసిస్తున్న యువకులు అందరికీ చెప్పాలని మరియు ఎటువంటి చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ నరేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు పదిమంది అనుమానిత వ్యక్తులు ఉన్నారు.

# హుజురాబాద్‌లో అందెశ్రీకి నివాళి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 10 :** ప్రసిద్ధ కవి రచయిత గాయకుడు అందెశ్రీ మృతికి హుజురాబాద్ కవులు కళాకారులు నివాళులర్పించారు. సోమవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో కొవ్వొత్తుల అందెశ్రీకి సంతాప సూచకంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు మాట్లాడుతూ.. అందెశ్రీ మానవత్వానికి సంబంధించిన కవిత్వం రాశారని, తెలంగాణ ఉద్యమ గీతాలు రాసారని, పల్లె జీవనాన్ని ప్రతిబింబించే జానపద గీతాలు ఎన్నో రాశారని ప్రశంసించారు. ఆయన లేని లోటు తెలంగాణ సమాజానికి అలాగే కళాకారులకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శనిగరం బాబ్జి, వడ్లకొండ అనిల్, చొల్లేటి రాజన్న, ఆవునూరి సుధాకర్, విష్ణుదాసు గోపాలరావు, పొడిశెట్టి వెంకట రాజం, మంచికట్ల రమేష్, షౌకత్ పాషా, ఎర్ర సురేష్, రావుల తిరుపతి,రావుల సాయికుమార్, కడారి రాజ్ కుమార్, సందెల వెంకన్న, కట్కూరి రాజేందర్, మోరే సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీకి అక్షర నివాళులు



## -డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల

**చురకలు ప్రతినిధి,హనుమకొండ, నవంబర్ 10 :** ఆదేశ్రీ ఆకస్మిక మరణం పొందిన సందర్భముగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన కొమురయ్య పెండ్యాల డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు మరియు కాకతీయ యూనివర్సిటీ బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు నల్లారి. శ్రీనివాస్, డాక్టర్ జగన్,డాక్టరు.కోటేశ్వర్ రావు. సుభాష్ రిపోర్టర్,డాక్టర్.వంగాల సుధాకర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ముచింతల. హనుమంత రావు, రిటైర్డ్ టీచర్ మొగిలి మరియు తదితరులు పాల్గొని,పూలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగి నది.ఈ సందర్భంగా డిజిటీయు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల మాట్లాడుతు.ప్రముఖ రచయిత అందెశ్రీ ఈరోజు ఉదయం లాలాపేటలోని ఆవారి నివాస గృహంలో ఆకస్మికంగా స్పృహ తప్పి పడిపోయారు. కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా , చికిత్సపొందుతూ మరణించారు. 1961 జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండల పరిధిలోని రేబర్తి గ్రామం(ప్రస్తుతం సిద్దిపేట జిల్లా)లో జన్మించారు.నిరక్షరాస్యుడైన ఎల్లయ్య పశువుల కాపరిగా జీవితం ప్రారంభించారు. తగ గళంతో, కలంతో గొప్ప రచయితగా ఎదిగారు.ఆశు కవితలు చెప్పడలో దిట్ట అయిన ఎల్లయ్య గారు, కలం పేరు అందెశ్రీ తో అనేక పాటలు రాసారు.తెలంగాణా ఉద్యమ గీతాలతో పాటు అనేక సామా జిక గీతాలు రచించారు. మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు, కొమ్మ చెక్కితె బొమ్మరా, కొలిచి మొక్కితె అమ్మరా లాంటి పాటలు అందెశ్రీ గారి సామాజిక దృష్టికి ఉదాహరణ గలగల గలగల గల్లు జూడు ఓరుగల్లు అంటూ సుదీర్ఘమైన వరంగల్ జిల్లా చరిత్రను తగ గళంతో ఒక పాటలో వివరించిన గొప్ప సాహితీవేత్త అందెశ్రీ.అందెశ్రీ కలం నుండి మన,తెలంగాణ ఉద్య మాన్ని ఉరకలెత్తించిన జయ జయహే తెలంగాణ గీతం,తెలంగాణా రాష్ట్ర గీతంగా ఎంపికై, ప్రతీ రోజు రాష్ట్రం లోని అన్ని పాఠశాలల్లో ఆలపించ బడుతున్నది.వరంగల్ ఉమ్మడి జిల్లా కు గర్వ కారణం.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించి, కోటి రూపాయలు బహుమతిగా అందజేసింది. ఇది ఆయన నిబద్ధతకు,నిదర్శనం కవులకు దక్కిన గౌరవం అందెశ్రీ సేవలకు, వరించిన గౌరవాలు,పురస్కారాలు కాకతీ య యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, రాష్ట్ర ప్రభుత్వం నంది పురస్కారం, యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, జానక మ్మ జాతీయ పురస్కారం, దాశరథి. కృష్ణమాచార్య సాహితీ పురస్కారం,లోక్ నాయక్ పురస్కారం.మన ఉమ్మడి వరంగల్ జిల్లా అందెశ్రీ ముద్దుబిడ్డ అకాల మరణం విచారకరం. సాహితీ లోకానికి తీరనిలోటు.అందెశ్రీ భౌతికం గా మన మధ్య లేకపోయినా,వారి ఉద్య మ స్పూర్తి అజరామరం ఆదర్శం అందెశ్రీ మరణం పట్ల డిజిటియు పక్షాన సంతాపం ప్రకటిస్తూ,వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. వారి ఆశయాలు ఆదర్శనీయం.సమా జంనిండు మనసుతో నివాళులు అర్పిస్తుంది.

# బిజెపి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 10 :** కమాన్ పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జంగపల్లి శేఖర్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం రాత్రి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.శేఖర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి శేఖర్‌కు బిజెపి నాయకులు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చ గిరి రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్ట శంకర్,జంగేపల్లి అజయ్ మట్ట మల్లేష్ కొమ్ము శ్రీనివాస్ తదితరులు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.